క్లుప్తంగా

డీఈఓకు వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: మండలంలోని పేరు వంచ ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు డి.శిరీషను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఎస్టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు కోరారు. ఈ మేరకు ఆదివారం డీఈఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి, మన్సూర్, నాయకులు కరీముల్లా, సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయురాలు శిరీష పాల్గొన్నారు.

గోశాలకు దాణా వితరణ



దాణా వితరణ చేస్తున్న సమితి ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: ఆషాఢ బహుళ అమావాస్య, స్నేహితుల దినోత్సవం సందర్భంగా శ్రీ స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం నగరంలోని శ్రీ కృష్ణ గోశాలకు రూ. 51 వేల విలువ చేసే దాణా వితరణగా అందించారు. నగర ప్రముఖులు, వ్యాపారులు, దాల్ మిల్ యజమానులు, గో ప్రేమికుల సహకారంతో దాణాను గోశాల నిర్వాహకులకు అందించారు. స్తంభాద్రి సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, పల్లా లింగయ్య, సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, పులిపాటి సంపత్, మోతుకూరి భద్రయ్య, సోమారపు సుదీర్, జంగిలి రమణ, వంగవీటి నవీన్, యల్లారావు, సూరిబాబు, శ్రీరాములు, శ్రీనివాసరావు, నగేష్, భాస్కర్‌రావు, నరసింహారావు, మల్లిఖార్జునరావు, రామ్మోహన్ రావు, నిర్వాహకులు ఓం నారాయణ ఖండేల్ వాల్, హనుమంతరావు, చైన్సింగ్ పాల్గొన్నారు.

రేషన్‌దుకాణం వద్ద నిరసన

నేలకొండపల్లి: మండలంలోని రాయగూడెం గ్రామం ప్రభుత్వ రేషన్‌దుకాణం వద్ద ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇటీవల కాలంలో ఇన్‌చార్జ్ రేషన్‌డీలర్‌ను మార్చాలని ఆందోళన చేపట్టారు. రేషన్‌బియ్యం ఇచ్చేందుకు ఇన్‌చార్జ్ డీలర్ రాగా గ్రామస్తులు అడ్డుకున్నారు. తమ న్యాయమైన డిమాండ్ నెరవేర్చే వరకు రేషన్‌ను నిలిపివేయాలని ఆందోళనకు దిగారు. దీంతో డీలర్ వెనుతిరిగారు. సాయంత్రం దుకాణం వద్ద రేషన్‌ను ఇన్‌చార్జ్ డీలర్ పంపిణీ చేశారు.

స్పష్టమైన జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలి

కామేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల ఖాళీలతో కూడిన లెక్కలతో సహా స్పష్టమైన నిరుద్యోగ క్యాలెండర్‌ని ప్రకటించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. నాయకులు ఉపేందర్, నరేష్, సురేష్, ప్రవీణ్, సాయి పాల్గొన్నారు.

తల్లి మందలించిందని.. కల్వర్టులో దాక్కుని

నేలకొండపల్లి: ట్యూషన్‌కు వెళ్లమని తల్లి మందలించడంతో భయంతో బాలుడు కనిపించకుండాపోయి కల్వర్టులో దాక్కున్న ఘటన మండలంలోని రాజేశ్వరపురంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అక్షిత్ తల్లి ట్యూషన్‌కు వెళ్లమని మందలించటంతో ఇంటి నుంచి పారిపోయాడు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు గ్రామం అంతా గాలించగా గ్రామానికి చెందిన వాట్సాప్ గ్రూపుల్లో బాబు ఫొటోతో ఈ విషయం వైరల్‌గా మారింది. దీంతో గ్రామంలోని టవర్ వద్ద ఉన్న కల్వర్టుపై బాలుడు పడుకున్న విషయాన్ని గుర్తించిన స్థానికులు బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు.

స్నేహితుడికి తుది వీడ్కోలు

కూసుమంచి: స్నేహితుల దినోత్సవం రోజున ఒక స్నేహితుడి మరణం తీవ్ర విషాదం నింపిన ఘటన ఆదివారం మండలంలోని కూసుమంచిలో చోటు చేసుకుంది. కూసుమంచికి చెందిన అంబటి వినోద్ (26) బీటెక్ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. కొంతకాలంగా వినోద్ అనారోగ్యానికి గురికాగా.. శనివారం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. వినోద్ అంత్యక్రియల్లో పాల్గొన్న స్నేహితులు వినోద్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు.

జయశంకర్‌కు నివాళి

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆచార్య జయశంకర్ కీలకంగా పనిచేశారని పలువురు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని టీఎల్ఎఫ్‌తోపాటు టీజేఎస్‌ల ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలో నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెసర జనార్దన్‌రెడ్డి, గోపీనాథ్, ఉమాశంకర్, నాయకులు రవి, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, సాయి జగన్, ఉపేందర్, భార్గవ్, సందీప్‌రెడి ఉన్నారు.

సమస్యలకు స్థానమివ్వలే..!

నేడు కేఎంసీ కౌన్సిల్ సమావేశం

- 11 అంశాలతో అజెండా సిద్ధం
- టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పారిశుద్ధ్యమే కీలకం
- డంపింగ్‌యార్డ్‌లోని రోడ్డుపై కానరాని ప్రతిపాదన
- విలీన, శివారు ప్రాంతాల అభివృద్ధికి స్థానమే కరువు



కేఎంసీ కార్యాలయం

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగర పాలకసంస్థ పాలకవర్గ సమావేశం ఐదునెలల తర్వాత నేడు (సోమవారం) నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతీ మూడు నెలలకొకసారి పాలకవర్గ సమావేశం నిర్వహించి సమస్యలపై చర్చించి పరిష్కారానికి చేపట్టాల్సిన పనులను ఆమోదించాలి. కానీ ఈసారి ఐదు నెలల తర్వాత నిర్వహిస్తున్న కేఎంసీ కౌన్సిల్‌లో ఒకటి, రెండు ప్రధాన సమస్యల మినహా ఇతర సమస్యలకు సంబంధించిన అంశాలు అజెండాలో లేవని తెలుస్తోంది.

ఏమేం ఉన్నాయి..

అజెండాను 11 అంశాలతో రూపొందించి కార్పొరేటర్లకు అందజేశారు. ఇందులో పెవిలియన్ మైదానం అద్దెకు సంబంధించి, టౌన్ ప్లానింగ్‌లో టెక్నికల్ అసిస్టెంట్ల రెన్యూవల్, ల్యాండ్ చేంజింగ్, నిర్మాణాల ప్రతిపాదనలు, పారిశుద్ధ్య నిర్వాహణ ట్రాక్టర్లకు సంబంధించిన రెన్యూవళ్లు ఉన్నాయి. అంతేకాక కాక మేయర్ చాంబర్, సమావేశ మందిర రిఫ్రెష్‌మెంట్లు, పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు సంబంధించి, రద్దయిన పనులకు ఈఎండీల చెల్లింపు వంటి అంశాలను పొందుపరిచారు. ఇవి మినహా నగర ప్రజలు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలపై చర్చ, నిధులు కేటాయింపుపై పొందుపర్చలేదనే చర్చ కార్పొరేటర్లలో జరుగుతుంది.

పలు పనులకు ప్రతిపాదనలు

నగరంలో వీధి దీపాలపై వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని వాటి ఏర్పాటుకు రూ.25.60 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించారు. 3, 13వ డివిజన్లలో సీసీ లింక్ రోడ్డు, రోడ్డు నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.10 లక్షల చొప్పున రూ.20 లక్షలు, 60వ డివిజన్‌లో వివిధ ఫండ్ల కింద పలు ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి రూ.1.13 కోట్లు, 59వ డివిజన్‌లో రూ.1.51 కోట్లు, జాఫర్ బావి చుట్టూ ప్రహరీ నిర్మాణానికి రూ.11.40 లక్షలు, 47వ డివిజన్‌లో డ్రెయినేజీలే, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం కోసం రూ.15 లక్షలు, రైల్వే గ్రాంట్ నుండి రైల్వే మధ్య గేటు నుంచి వాసవి కల్యాణ మండపం వరకు డ్రెయిన్ల నిర్మాణం కోసం రూ.3 కోట్లు, సోలార్ విద్యుత్ నిర్వహణకు రూ.92 కోట్లు, దానవాయిగూడెం నుండి కామంచికల్ వరకు స్ట్రోమ్ వాటర్ డ్రెయినేజీ నిర్మాణానికి రూ.1.48 కోట్లుతో పాటు ఇతర పనులకు మరికొంత నిధులను కేటాయిస్తూ ప్రతిపాదనలు చేశారు.

కనిపించని అంశాలు..

నగరంలో అంతర్గత రోడ్లు మరమ్మతులకు గురై అధ్వానంగా ఉన్నాయి. వాటి మరమ్మతులు, ఆ సమస్య శాశ్వత పరిష్కారానికి సంబంధించిన అంశాన్ని అధికారులు, పాలకులు ప్రతిపాదనలు చేయలేదు. డంపింగ్‌యార్డ్‌లో రోడ్డు సరిగ్గా లేకపోవడంతో వాహనాలు దిగబడి బయటకు రాలేని పరిస్థితి ఉంది. అక్కడ రోడ్ల అభివృద్ధిపై అజెండాలో ప్రస్తావన చేయలేదు. ప్రతీ సమావేశంలో కార్పొరేటర్లు కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.. వాటి సమస్య పరిష్కారానికి, శివారు, విలీన ప్రాంతాల్లో సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు చేయలేదు. 59, 60 డివిజన్లు మినహా ఇతర డివిజన్లలో అభివృద్ధి పనులు, డ్రెయినేజీల సమస్య పరిష్కారం వంటివి అజెండాలో లేకుండానే కౌన్సిల్ ముందు పెట్టబోతున్నారు. తాగునీటి నల్లాల కనెక్షన్ల కోసం వందల సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నా వీటిపై సమావేశంలో చర్చించేందుకు ప్రతిపాదనలు చేయలేదనే విమర్శలు ఉన్నాయి.

గ్రామాల్లో సమస్యలన్నీ పరిష్కరిస్తాం..

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



పరామర్శిస్తున్న మంత్రి తుమ్మల

రఘునాథపాలెం: గ్రామాల్లో నెలకొన్న సమస్యలన్నీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వాటన్నింటిని నమోదు చేసుకోవడం జరుగుతుందని వాటిని దశల వారీగా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడం జరుగుతుందని, గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ మేరకు పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, సాధు రమేష్‌రెడ్డి, గుత్తా వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు మలీదు జగన్, మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, ఎంపీటీసీ యరగర్ల హన్మంతరావు, మారం కరుణాకర్ రెడ్డి, యండపల్లి సత్యం, చెరుకూరి పూర్ణ చంద్రరావు, చెరుకూరి సత్యం, మాజీ సర్పంచ్ దేవసింగ్, తేజావత్ వెంకన్న, కోటేష్ నాయక్, కోటేరు నర్సిరెడ్డి, భూక్యా బాషా, తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాలు తొలగిస్తే.. ప్రజలు మర్చిపోరు



సన్మానిస్తున్న ఉపేందర్‌రెడ్డి

నేలకొండపల్లి: శిలాఫలకాలు తొలగించినంత మాత్రాన, ప్రజల మనస్సులో కందాల ఉపేందర్‌రెడ్డిని మర్చిపోరని, బీఆర్ఎస్ హయంలో ప్రజాప్రతినిధులుగా చేయటం అదృష్టమని మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం తాజా మాజీ ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... తను చివర వరకు పాలేరు ప్రజలతోనే ఉంటానని, ఇబ్బందుల్లో ఉన్న పది మందికి సాయం చేయటంలోనే తృప్తి కలుగుతుందన్నారు. గ్రామాలను తీర్చిదిద్దిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వంకే దక్కుతుందని, ఎల్లప్పుడు పాలేరు ప్రజల కోసం పనిచేస్తానని, తాను ఎవరిని కించపరచనన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, వైస్ చైర్‌పర్సన్ మరికంటి ధనలక్ష్మి, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నాయకులు శ్రీనివాసరావు, నెల్లూరి లీలాప్రసాద్, నంబూరి సత్యనారాయణ, కమదన ప్రవీణ్, నరసింహారావు, మస్తాన్, వెంకటేశ్వర్లు, ఎండీ వాజీద్, శీలం వెంకటలక్ష్మి, మాదాసు ఆదాం పాల్గొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

నేలకొండపల్లి: ప్రతీ సోమవారం మండల కేంద్రంలో జరిగే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఇమ్రాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 వరకు ప్రజా సమస్యలపై దరఖాస్తులు స్వీకరించనున్నట్లు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

అలరించిన 'స్నేహంకోసం' స్వర గీతాంజలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మువ్వా విజయ్‌బాబు

ఖమ్మంగాంధీచౌక్: స్నేహితుల దినోత్సవం సందర్భంగా నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో స్వర మాలిక కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన 'స్నేహంకోసం' సుస్వర సినీ గీతాంజలి కార్యక్రమం ప్రేక్షకులను అలరించింది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల శాఖ అభివృద్ధి చైర్మన్ మువ్వా విజయ్ బాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రముఖ నేపథ్య గాయనీ గాయకులు శివలీల, నాగస్వర్ణశ్రీ,, శ్రీదేవి, కృష్ణశబరి, యస్‌వీ.రమణ, మల్లిఖార్జున్, తన్నీరు మోహన్ కృష్ణ, జాఫర్, పీవీ నటరాజ్ పాటలు ప్రేక్షకులను అలరించాయి. స్వర మాలిక కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు మన్నేపల్లి మల్లిఖార్జున్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సంఘటితంగా ముందుకుసాగాలి



కృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

ఖమ్మం మామిళ్లగూడెం: మున్నూరు కాపు కులస్తులు సంఘటితంగా ముందుకుసాగాలని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఎస్బీఐటీ, ఆర్జేసీ విద్యాసంస్థల అధినేత గుండాల కృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్ర 33 జిల్లాల మున్నూరు కాపు ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగుల ఈసీ సమావేశం ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆయన్ను సత్కరించారు. రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ బాల శ్రీనివాసరావుపటేల్, వెంకటకిషన్ పటేల్, జిల్లా అధ్యక్షుడు పెదబోయిన నాగరాజు, ట్రెజరర్ అచ్చుతరావు, నాయకులు సోమయ్య, సుధాకర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు

నేలకొండపల్లి: ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో ఉద్యమించాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ అన్నారు. మండలంలోని రాయగూడెం గ్రామంలో ఆదివారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, వెంకటేశ్వర్లు, కె.మోహన్‌రావు, పుల్లయ్య, నాగేశ్వరరావు, వెంకటేష్, దాసు, శ్రీనివాసరావు, నరేష్, చక్రపాణి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

రేపు బస్‌పాస్ కౌంటర్

ఖమ్మంమయూరిసెంటర్: దివ్యాంగుల కోసం టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో ఈ నెల 6న తిరుమలాయపాలెం మండల కేంద్రంలో 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్ కౌంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఖమ్మం డీఎం దినేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక ఫొటోతో పాటు రూ.50 లను తీసుకొని ఉదయం 10కి రావాలని సూచించారు.

అధికారులను మచ్చిక చేసుకుని ఏళ్లుగా తిష్ట..

- ద్వితీయ శ్రేణి అధికారి పుట్టిన రోజుకు లక్షల్లో నజరానా..?

ఖమ్మంరూరల్: రాజు తలచుకుంటే తమకు పట్టం ఖాయం అన్నట్టుగా ఉంది రూరల్ మండలానికి కూతవేటు దూరంలో ఉన్న (గతంలో కార్పొరేషన్ లో విలీనమై తిరిగి పంచాయతీగా ఏర్పడిన) పంచాయతీ కార్యదర్శి వ్యవహార శైలి. గత ప్రభుత్వ హయాంలో అన్నీ తానై రియల్ వెంచర్ల నుంచి, కొత్తగా నంబర్ల కేటాయింపు, మండల కార్యాలయంలో తన తోటి ఉద్యోగులకు ఏం చేయాలన్నా తన అనుమతి ఉండాలన్న హుకుం జారీ చేసేంత ధోరణిలో ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే అదృష్టం కలిసి వస్తే అంతా తమకు అనుకూలమే జరుగుతుందన్నట్టు కొత్తగా వచ్చిన మండల కార్యాలయంలో ద్వితీయ శ్రేణి అధికారి కూడా తనకు అండగా నిలబడటంతో ఇక సదరు కార్యదర్శి ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తుండటంపై ఆ కార్యాలయంలోని ఉద్యోగులే కార్యదర్శి ప్రవర్తనపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో జరిగిన మండల ద్వితీయ శ్రేణి అధికారి పుట్టిన రోజు సందర్భంగా సదరు కార్యదర్శి అన్నీ తానై దగ్గరుండి చూసుకున్నాడని, ఇందుకోసం తోటి కార్యదర్శులతో పాటు, రియల్ వెంచర్ల నిర్వాహకుల నుండి ఆర్థిక సహకారం తీసుకొని ఆ అధికారి మెప్పు పొందినట్లు తెలుస్తోంది. ఇదే విషయమై ఎంపీడీఓ కుమార్‌కు కార్యదర్శి వ్యవహార శైలిపై ఫోన్ చేయగా తాను ఊళ్లో లేనని తనకేమీ తెలియదని తెలిపారు.

రైతులకు అన్యాయం చేస్తే సహించం

కామేపల్లి: పాత డిజైన్ ప్రకారమే సీతారామ ప్రాజెక్టు కాల్వను ఏర్పాటు చేయాలని, రైతులకు అన్యాయం చేస్తే సహించేదిలేదని టీడీపీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్టు కాల్వ నిర్మాణం జూలూరుపాడు నుంచి కామేపల్లి మీదుగా పాలేరు చెరువుకు అనుసంధానం కావాల్సిన కాల్వ తవ్వకుండా, కొందరి ప్రజాప్రతినిధుల స్వార్థానికి కాల్వ డిజైన్ మార్చి కామేపల్లి రైతులకు అన్యాయం చేశారన్నారు.

గోరింటా పూసింది..



గోరింటాకు పెట్టుకున్న మహిళలు

నేలకొండపల్లి: స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరంలో మహిళ భక్తులు సందడి చేశారు. ఆదివారం మందిరంలో సౌందర్యలహరి పారాయణం సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గోరింటాకును తీసుకొచ్చి మందిరంలో ప్రత్యేకంగా నూరుకుని పెట్టుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సౌమిత్రి రమేష్, మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి 'స్వచ్ఛదనం-పచ్చదనం'

- కేఎంసీలో 60 డివిజన్లలో కార్యక్రమం
- ఐదు రోజుల పాటు పారిశుద్ధ్య, పచ్చదనం కార్యక్రమాలు



కేఎంసీ కార్యాలయ గేటుకు కట్టిన బ్యానర్

ఖమ్మంమయూరిసెంటర్: పారిశుద్ధ్యం, పచ్చదనం మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నెల 5 నుంచి 9 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించేలా ప్రణాళికలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో మేయర్, కమిషనర్, కార్పొరేటర్ల ఆధ్వర్యంలో 60 డివిజన్లలో రోజుకో కార్యక్రమం చేపట్టేలా సిబ్బందికి ఇప్పటికే సూచనలు చేశారు. ఇప్పటికే నగరంలో ఈ కార్యక్రమంపై బ్యానర్లు ఏర్పాటు చేసి ప్రచారం కల్పించనున్నారు. నగరంలోని పరిసరాలను శుభ్రం చేసుకోవడంతో పాటు వాటిని నిత్యం పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించనున్నారు.

ఐదు రోజులు ఐదు కార్యక్రమాలు..

- తొలి రోజు అన్ని డివిజన్లలో స్థానిక నాయకులు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు, యువజన, వార్డు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి, ప్రదర్శన నిర్వహించాలి. వీధి కుక్కల వలన కలిగే ముప్పును వివరించాలి. పారిశుద్ధ్య పనులు, చెత్త సేకరణ చేపట్టాలి.
- రెండో రోజు తాగునీటి వనరులను శుభ్రం చేయడం, నీటి పరీక్షలు చేయడం, వర్షపునీటి సేకరణకు ఇంకుడు గుంతలు నిర్మాణాలు చేపట్టడం వంటివి చేయాలి.
- మూడోరోజు డ్రెయినేజీలను శుభ్రం చేయడం, ఖాళీ స్థలాల్లో మురుగును తొలగించడం, గుంతలను పూడ్చడం, ప్రభుత్వ, బహిరంగ ప్రదేశాలను శుభ్రపరచడం చేయాలి.
- నాలుగో రోజు ఎస్‌హెచ్‌జీలు, ఆశ కార్యకర్తలతో పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి డెంగీ, మలేరియాపై ప్రచారాన్ని నిర్వహించడం, నగరంలోని అన్ని డివిజన్లలో ఫీవర్ సర్వే చేయడం, జ్వరం ఉన్న ప్రాంతాలను గుర్తించి ఇంటెన్సివ్ క్లీనింగ్, యాంటి లార్వా, ఫాగింగ్ చేయాలి. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. వీధి కుక్కలకు ఏబీసీలో శస్త్ర చికిత్సలు చేయించాలి.
- ఐదో రోజు ప్రభుత్వ స్థలాలు, బహిరంగ ప్రదేశాలను శుభ్ర పర్చడం, డ్రైడే నిర్వహించడం చేయాలి. అన్ని గృహాలను శుభ్రపరిచి, ఉపయోగించని వస్తువులను తొలగించడం, శిథిలమైన భవనాలు / గోడల తొలగింపు చేయాలి. రోడ్డు పక్కన చనిపోయిన, ఎండిపోతున్న చెట్ల కొమ్మలను తొలగించడం, వనమహోత్సవంలో భాగంగా నగరంలో విరివిగా మొక్కలను నాటాలి.

కేజీబీవీలో వైద్యశిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న అలివేలు

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో విద్యార్థినులకు ఆదివారం తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అలివేలు విద్యార్థినులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌ఓ రమాకుమారి, ఏఎన్ఎం నాగలక్ష్మి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మకం

కామేపల్లి: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షనీయమని అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి సతీష్ అన్నారు. ఆదివారం సాతానిగూడెంలో బీఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. మోహన్‌రావు, శేషయ్య, దాసరి వెంకటనర్సయ్య, గోపాల్‌రావు, దొంగల సుధీర్, ప్రవీణ్, ప్రసాద్, మధు, సత్యవర్ధన్, నికేష్, రోహిత్, విశాల్, వివేక్, సృజన్ పాల్గొన్నారు.

డ్రగ్స్‌తో భవిష్యత్ నాశనం

ఖమ్మంమయూరిసెంటర్: గంజాయి, డ్రగ్స్‌తో యువత భవిష్యత్ నాశనమవుతుందని వైద్యులు సి.భారవి, త్రీటౌన్ ఎస్సై బి.రమేష్‌కుమార్ అన్నారు. ఐద్వా, డీవైఎఫ్ఐ త్రీటౌన్ కమిటీల ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై ప్రదర్శన, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐవీ.రమణ, నాయకులు శీలం వీరబాబు, పత్తిపాక నాగసులోచన, భూక్యా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సరుకుల పంపిణీ

తిరుమలాయపాలెం: స్నేహితుల దినోత్సవం సందర్భంగా మండలంలోని తెట్టెలపాడు గ్రామంలో ఆదివారం గ్రామానికి చెందిన యూత్ సభ్యులు బాధిత కుటుంబాలకు నిత్యావసర కుటుంబాలకు సరుకులు అందజేశారు. గ్రామంలోని పేదలకు సాయం చేసేందుకు తాము కృషి చేస్తామని రాజు యూత్ సభ్యులు తెలిపారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి



పొంగులేటితో మాట్లాడుతున్న మల్లిబాబు

కామేపల్లి: ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రతీ రైతుకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేసేలా చర్యలు తీసుకోవాలని, రుణమాఫీ వర్తించిన రైతులకు తిరిగి ఆంక్షలు లేకుండా రుణాలు చెల్లించాలని కోరుతూ డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆదివారం వినతిపత్రం అందించారు. పాసుబుక్ ఆధారంగా కాకుండా బ్యాంకులో పంట రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు హామీ ఇచ్చారని తెలిపారు.

కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ల సమావేశం

ఖమ్మంవన్‌టౌన్: జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ల సమావేశం ఆదివారం టీపీసీసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ పెట్టం నవీన్ ఆదేశాల మేరకు జిల్లా కో ఆర్డినేటర్ బండి మాధవరావు అధ్యక్షతన నగరంలోని ఒక హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా భవిష్యత్‌లో పార్టీ తరుపున అనుసరించాల్సిన విధానాలు, వ్యవహారాలపై చర్చించారు. నియోజకవర్గాల, మండలాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

పోలీస్ అధికారుల సర్వసభ్య సమావేశం

ఖమ్మంక్రైం: పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగ విరమణ పొందిన అధికారులు కవిరాజ్ నగర్‌లోని సాయిబాబా కల్యాణ మండపంలో పలువురు పదవీ విరమణ పొందిన అధికారులు కార్యాలయానికి సంబంధించి మరమ్మతులు చేయించడానికి విరాళాలు ఇచ్చారు. ఇటీవల డాక్టరేట్ పొందిన రిటైర్డ్ సీఐ సుధాకర్‌రావు, జెసికె తులసీదాస్‌లను సన్మానించారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు రాధాకృష్ణ, రుద్ర వెంకటనారాయణ పాల్గొన్నారు.

ఎన్నిక

ఖమ్మం మామిళ్లగూడెం: దొడ్డి కొమరయ్య చిత్ర నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్‌గా ఖమ్మానికి చెందిన షేక్ అబ్దుల్ రెహమాన్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నిర్మాణ రాష్ట్ర కమిటీ సమావేశంలో చైర్మన్‌గా షేక్ అబ్దుల్ రెహమాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల 1986–89వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం నగరంలోని ఓ ఫంక్షన్‌హాలులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. కోర్ కమిటీ సభ్యులు సోల రమే, సంకెళ్ల వెంకటేష్, రామస్వామి, కృష్ణమూర్తి, హుస్సేన్, రామానుజచారి, శ్రీనివాసులు, భాగం హేమంతరావు, రఘు, అరుణ్‌కుమార్, ఆమంచి సురేష్ శర్మ, కనకదుర్గ, ఝాన్సీ, కమల, అరుణ, మంజుల, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.